

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 26 | మే | 2025 | పేజీలు : 17










# వైభవోపేతం సరస్వతి పుష్కరం

పుష్కర స్నానం ఎంతో అదృష్టం

సరస్వతి పుష్కరాలకు రావడం ఆనందంగా ఉంది

వైభవపేతంగా నిర్వహిస్తున్నపుష్కర ఏర్పాట్లు భేష్

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్

కుటుంబ సభ్యులతో కలిసి

సరస్వతి ఘాట్ వద్ద పుష్కర స్నానం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 25 మేజర్ న్యూస్: వైభవోపేతం సరస్వతి పుష్కరమని సరస్వతి పుష్కరాల సందర్భంగా స్నానం చేయడంఎంతో అదృష్టమని కాళేశ్వరం రావడం ఆనందంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు.హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు ఆదివారం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానమాచరించి మిగతా 2లో..

ఘన స్వాగతం పలికిన మంత్రి

శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ ఎస్పీ

స్వామివారికి ప్రత్యేక పూజలు

వేద పండితుల ఆశీర్వచనం

ప్రశాంతంగా ముగిసిన

గవర్నర్ పర్యటన

## ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

2లో..

## కాలమా... కనికరించరాదా...

వరుసగా కురుస్తున్న వర్షాలతో

కుదేలవుతున్న అన్నదాతలు

నిత్యం వడ్లు

ఆరబోసేందుకు కష్టాలు

పంట పండిందే సగం అయితే

ఆపై కోతలు ఇది నేటి

అన్నదాత దుస్థితి

3 లో



## కాటారం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం



హైదరాబాద్‌కు చెందిన

మహిళ మృతి

సహాయక చర్యల్లో పోలీసులు,

కాంగ్రెస్ నాయకులు

3 లో



## సరస్వతి అమ్మవారి కృపతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలి

మంత్రి దనసరి అనసూయ సీతక్క

నక్షత్ర మాల హారితిలో పాల్గొన్న మంత్రి సీతక్క ఎంపీ గడ్డం వంశీ

నేత్ర పర్వంగా 11వ రోజు నక్షత్రమాలహారతి

కన్నుల నిండుగా వీక్షించిన భక్తజనం

6 లో



# వైభవోపేతం సరస్వతి పుష్కరం



మొదటి పేజీ తరువాయి..

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు. ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించారు త్రివేణి సంగమంలో ఆదివారం పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు సరస్వతి ఘాట్ లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు.పుష్కర స్నానానంతరం



గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా.రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు. ఆదివారం పుష్కరాలకు భక్తుల రద్దీ పెరిగినప్పటికీ గవర్నర్ పర్యటన ప్రశాంతంగా ముగిసింది.

## ఇన్స్ స్పెక్టర్ల బదిలీ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే25, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ కమిషనర్ పరిధిలో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న నాగబాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా, యాంటీ హ్యూమన్ ట్రాఫింగ్ విభాగంలో ఇన్ స్పెక్టర్ గా పనిచేస్తున్న పి. వెంకన్నను కాజీపేట్ ట్రాఫిక్ కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీచేశారు

# కాళేశ్వరంలో 11వ రోజు ప్రముఖుల పూజలు

### స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

### యోగానంద సరస్వతి స్వామీజీ సినీ నటుడు తనికెళ్ల భరణి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 25 మేజర్ న్యూస్: ఆదివారం కాలేశ్వరం లో ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యోగానంద సరస్వతి స్వామీజీ పుష్కర స్నానం అచరించారు. ప్రముఖ సినీ



నటుడు కవి రచయిత తనికెళ్ల భరణి, సరస్వతి ఘాట్ లో పుణ్య స్నానం



ఆచరించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ పక్షాన దేవస్థానం ఈఓ మహేష్ ఘనంగా సన్మానించారు.







# ప్రజల భాగస్వామ్యం తోనే అభివృద్ధి సాధ్యం

### మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ,మే 25 , మేజర్ న్యూస్ సూర్య: ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణిలు అన్నారు. ఆదివారం గేటర్ వరంగల్ 59 వ డేవిజన్ లోని ఇందిరా నగర్ , స్నేహ నగర్, ఎక్సైజ్ కాలనీలో రూ. 1కోటి 82 లక్షల అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో 59 వ డివిజన్ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ కేతిడి దీపక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పూరెల్ల రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తేళ్ల సుగుణ కిషోర్, ఇందిరా నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొంగర శ్రీనివాస్, ప్రతి నిధులు కార్తిక్, ధనరాజ్ , లక్ష్మారెడ్డి, జనార్ధన్ రెడ్డి, హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఎ. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







## వాడబలిజ సేవా సంఘం

# 25వ ఆవిర్భావ దినోత్సవం



వెంకటాపురంనూగూరు మే 25 సూర్య మెజర్ న్యూస్: వాడబలిజ సేవా సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటాపురం మండలంలోని శివాపురం వీధిలో వాడబలిజ సేవా సంఘం వెంకటాపురం మండల అధ్యక్షులు బో ల్లె సునీల్ ఆధ్వర్యంలో పతాక ఆవిష్కరణ జరిగింది పతాక ఆవిష్కరణ అనంతరం మండల అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ వాడబలజ కులస్తులందరూ ఐకమత్యంగా ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎ(రావుల కన్నయ్య, ఎ(రావుల. శ్రీనివాస్, ఎ(రావుల రమేష్, పాన0శ్రీనివాస్ , పానం సత్యం, పానం వెంకటేశ్వర్లు పానం రమేష్ పానం యశ్వంత్ బో ల్లె రవి సుగంధం చిరంజీవి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## పశువులను ఢీ కొన్న డీసీఎం..

# పశువులు మృతి



వెంకటాపురంనూగూరు మే 25 సూర్య మెజర్ న్యూస్:ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాచపల్లిగ్రామం వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న పశువులను డీసీఎం వ్యాను బోల్తాపడింది. బోల్తా పడిన ఘటనలో 8 పశువులు మృతి చెందాయి. డీసీఎం వ్యాన్ బోల్తా పడిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి హైదరాబాదుకు సుమారు 50 కి పైగా పశువులను తరలిస్తుండగా ఘటన జరిగింది. గాయాల పాలైన మిగిలిన పశువులను స్థానికులు ప్రథమ చికిత్స అందించే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.



# కాటారం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ చెందిన మహిళ మృతి
## సహాయక చర్యల్లో పోలీసులు, కాంగ్రెస్ నాయకులు

కాటారం, మే 25 , మేజర్ సూర్య న్యూస్: కాటారం-నస్తూరుపల్లి గ్రామాల గ్రామాల మధ్య నేషనల్ హైవే 353 సి అటవీ ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయం లో ఎదురెదురుగా వస్తున్న కార్లు ఢీ కొట్టుకున్నాయి. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు వెళ్తున్న హైదరాబాద్ కు చెందిన భక్తుల కారు, పుష్కరాల వెళ్లి వస్తున్న వరంగల్ పట్టణానికి చెందిన కారు



ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. హైదరాబాదు నుండి ఆరుగురు ప్రయాణికులతో వెళ్తున్న రెడ్ కలర్ సెవెన్ సీటర్ కారు వరంగల్ చెందిన మారుతి సుజుకి కంపెనీ చెందిన కార్లు అతివేగంతో ఢీకొనడంతో హైదరాబాద్ కు చెందిన లలిత 55 అనే మహిళ మృతి చెందింది. డ్రైవర్ మహేందర్ క్యాబిన్ లో ఇరుక్కోగా దుర్గ జి కి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమీపంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, కాటారం పోలీసులు సహాయక చర్యలో పాల్గొని క్షతగాత్రులను



హాస్పిటల్ కు తరలించారు. వరంగల్ కు చెందిన మారుతి సుజుకి కారు బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులో ప్రయాణిస్తున్న భక్తులు సురక్షితంగా బయటపడ్డారు. 108 అంబులెన్సు ద్వారా లలిత, దుర్గాజీలను భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న లలిత వంద పడకల ఆసుపత్రిలోనే మృతి చెందినట్లు, దుర్గాజీ, డ్రైవర్ మహేంద్ర లను వరంగల్ ఎంజీఎం తరలించినట్లు వంద పడకల ఆసుపత్రి వైద్యులు తెలిపారు. హైదరాబాద్ చెందిన కారు డ్రైవర్ మహేందర్ క్యాబిన్ లో ఇరుక్కోవడంతో జెసిపి ద్వారా కాంగ్రెస్ నాయకులు బయటకు తీయించారు. అనంతరం కాటారం ఎస్సై అభినవ్ తన వాహనంలో ఎక్కించుకొని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అనంతరం వంద పడకల హాస్పిటల్ నుండి వరంగల్ ఎంజీఎం కు తరలించారు. సహాయక చర్యల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, పోలీసులు పుష్కర భక్తుల కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం సమీపంలో రోడ్డు ప్రమాదం సంభవించడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, కాటారం పోలీసులకు సమాచారం ఇచ్చి క్షతగాత్రులకు సాయాన్ని అందించారు. కాటారం ఎస్సై అభినవ్, ప్రొబిషనరీ ఎస్ఐ గీతా రాథోడ్, పోలీస్ సిబ్బంది, కాటారం మాజీ ఎంపీ పంతకాని సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఆత్మకూరి కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.





# కాలమా... కనికరించరాదా...

ములుగు, సూర్యప్రతినిధి మే 25 (మేజర్ న్యూస్) : అన్నదాతలకు కాలం కలిసి రావడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఆడబెట్టేందుకు రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. రబి సీజన్ లో వరుణుడు అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్నాడు. కాలం కనికరించకపోవడంతో అన్నదాతలు పడుతున్న ఆవేదన, కష్టాలు ఇంటిల్లిపాదికి కన్నీళ్లు మిగిలిస్తున్నాయి. ఇంటిలో ఉన్న చిన్న, పెద్ద, ఆడ మగ తేడా లేకుండా రోజు ఉదయమే వడ్లు ఆరబోయడం తిరిగి దగ్గర చేయడం గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు కొనసాగుతుంది. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి కాంటా వేసేందుకు సిద్ధమయ్యే లోపే అకాల వర్షం అన్నదాతలను మళ్లీ ఆగం చేస్తుంది. అకాల వర్షాల వల్ల 60 శాతం దిగుబడి తగ్గిపోగా కేవలం 40 శాతం మాత్రమే పంట దిగుబడి వచ్చింది. వచ్చిన దిగుబడిలో సైతం వాటిలో ఆరబెట్టడం తరుగు పేరుతో అన్నదాత కుదెలు అవుతున్నారు. ఏది ఏమైనా గత 40 సంవత్సరాలుగా ఇటువంటి దుర్భర పరిస్థితి రైతులకు ఎప్పుడు కలగలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మే మొదటి వారంలోని కాంటాలు పూర్తయి అన్నదాతలు కొద్ది రోజులైనా విశ్రాంతి తీసుకొని తిరిగి ఖరీఫ్ పంటకు సిద్ధమవుతారు. కానీ నేడు ఇంకా వడ్లు ఆరబోసేందుకే సమయం అంత ఖర్చువుతుందని రైతులు వాపోతున్నారు. ఏది ఏమైనా కాలం కలిసి రాకపోయినా.. కష్టాలు చుట్టుముట్టినా వాటిని జయించడం కేవలం



అన్నదాతలకే సాధ్యం.

# ప్రశాంతంగా యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 25, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా లోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు



2435 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 1706మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, యూనివర్సిటీ ఆరట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను



పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.






## కోటగుళ్లలో పూజలు నిర్వహించిన స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్



గణపురం,రూరల్ మే 25 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ ఏం సత్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి నందీశ్వరుడు గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూల మాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందని ఆలయ శిర్ప సంపద ఎంతో అద్భుతమని కొనియాడారు.

## ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి



తొర్రూర్ మే 25 మేజర్ న్యూస్ (సూర్య): ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు,మండలం, మాటేడు గ్రామానికి చెందిన ఎర్రం శివకుమార్ అనే యువకుడు చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, ఈ నెల 23వ తేదీ రాత్రి 1 గంట సమయంలో మాటేడు గ్రామానికి చెందిన శివకుమార్,గోపి కృష్ణ అనే నలుగురు యువకులు రాయపర్తి మండలంలో డెకరేషన్ పని ముగించుకుని ఫతేపురం గ్రామంలోని చర్లపాలెం క్రాస్ రోడ్ వద్ద కూర్చొని మద్యం సేవిస్తూ ఉన్నారు. అదే సమయంలో చీకటాయపాలెం గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న తిరుపతి సంతోష్, అజయ్, దాసరి రాజు (పెద్ద ముప్పారం) ఎండి సుఫియాన్ (తొర్రూరు) అనే ఐదుగురు అక్కడికి చేరుకున్నారు. అటుగా వెళ్లిన వారితో మద్యం సేవిస్తున్న యువకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో శివకుమార్ తలకు తీవ్రగాయాలయ్యాయి. అతన్ని వెంటనే తొర్రూరు పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుంచి వరంగల్ సంరక్ష ఆసుపత్రి,పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్కు తరలించారు. అయితే చికిత్స పొందుతూ శివకుమార్ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. పరస్పర ఫిర్యాదుల ఆధారంగా మొత్తం 9 మందిపై కేసు నమోదు చేయడమనేది. మరికొంత మందిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఈ నెల 26 నుండి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభం

**స్థానిక సిజెఐటి లో శిక్షణ**

**ఒరిజినల్ సర్టిఫికెట్ లు తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ అర్బన్, మే 25, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ నుండి లైసెన్స్సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జిల్లా నుండి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఈ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు మొత్తం 50 పని దినాల శిక్షణ లో భాగంగా ఈ నెల 26 వ తేదీ నుండి ఉదయం 8 గంటలకు స్థానిక సిజెఐటి కాలేజీ లో శిక్షణ ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు . అభ్యర్థులు శిక్షణ కి ఒరిజినల్ డాక్యూమెంట్ లతో హాజరు కావాలని తెలిపారు. లేని యెడల వారు కట్టిన ఫీజు వ్యర్థం అవుతుందన్నారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారి పరీక్ష

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**198మంది గాను 187 మంది అభ్యర్థులకు హాజరు**





వరంగల్, మే 25, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పాలన అధికారి రాత పరీక్ష 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ జిల్లాకు సంబంధించి వరంగల్ నగరంలోని ఇస్లామియా కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 198 అభ్యర్థులకు గాను 187 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 12 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన ఇస్లామియా కళాశాల జిల్లా కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఇంతకు ముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో సత్య ప్రసాద్, తహసీల్దార్ ఇక్బాల్, చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.













# కాళేశ్వరంలో ప్రశాంతంగా కొనసాగిన గవర్నర్ పర్యటన

### ఘన స్వాగతం పలికిన మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్, ఎస్పీ

### పుష్కరాల నిర్వహణ పట్ల గవర్నర్ హర్షం అధికారులకు అభినందనలు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 25 మేజర్ న్యూస్: సరస్వతి పుష్కరాల సందర్భంగా ఆదివారం కాళేశ్వరంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన ప్రశాంతంగా ముగిసింది. ఆదివారం ఉదయం 11 గంటలకు కాళేశ్వరం చేరుకున్న ఆయనకు మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె




లు ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానం, సరస్వతి మాత దర్శనం అనంతరం గవర్నర్ దంపతులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు తీర్థప్రసాదా







లు అందజేయగా పట్టు వస్త్రాలతో మంత్రి శ్రీధర్ బాబు దేవదాయ శాఖ అధికారులు గవర్నర్ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు సరస్వతి మాత చిత్రపటాన్ని గవర్నర్ దంపతులకు అందజేశారు.





# సరస్వతి అమ్మవారి కృపతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి /కాళేశ్వరం మే 25 మేజర్ న్యూస్: సరస్వతి అమ్మవారి కృపతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభి వృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం నేత్రపర్వంగా 11వ రోజు సరస్వతి నవరత్న మాలా హారతి కాశీ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హారతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఎత్తున భక్తులు హాజరై వీక్షించారు. ప్రకాశవంతమైన దీపాల వెలుగులో త్రివేణి సంగమం దేవమందిరంలా మెరిసింది. కాశీ పూజారులు వేదఘోషల మధ్య హారతిని నిర్వహించారు. ఈ మహామంగళ హారతిని వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రముగ్ధులయ్యారు. సరస్వతి నవరత్న మాల హారతిలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభి వృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఈ పుణ్య ఘడియలు అందరికీ శ్రేయస్సును, శుభాన్ని కలిగించాలని, సరస్వతి అమ్మవారి కృపతో మన తెలంగాణ అభివృద్ధి బాటలో పయనించాలని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఆసాంతం దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ,



భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, సీఎంఓ కార్యదర్శి శ్రీనివాస రాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రాష్ట్ర గెజిటెడ్ సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.















## లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాన్ని అపహరించిన దుండగులు

నెల్లికుదురుమే 25 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని నరసింహుల గూడెం గ్రామంలోకోరగుట్టపై స్వయం భుగా వెలసినలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోనిత్యం పూజలు అందుకుంటున్న స్వామి వారి వెండి విగ్రహం శనివారం రాత్రి అపహరణకు గురైంది. ఆదివారం ఆలయ పూజారిపోలీసులకు తెలపడంతో ఆలయానికి చేరుకున్న ఎస్సై రమేష్ బాబుఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ అన్ని దిశల దర్యాప్తు చేసి స్వామివారి విగ్రహాన్ని అపహరించిన వారిని పట్టుకుంటామనిఅన్నారు.





# ఘనంగా మైసమ్మ ఉత్సవాలు

దంతాలపల్లి మే 25 మేజర్ న్యూస్ (సూర్య) : దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామంలో, మాదిగల కులదేవత అయిన మైసమ్మ, పండుగను ఘనంగా నిర్వహించారు. నిర్వహణ కమిటీ సభ్యులు గుమ్మడవెల్లి బాబు చుక్క ఎల్లయ్య, సీఏ పర్శయ్య



అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ మహిళలు డప్పు వాయిద్యాలతో, శివసత్తుల చిందుల మధ్య బోనాలతో, గుడి వద్దకు చేరుకొని, మైసమ్మ తల్లికి, పసుపు కుంకుమ కొబ్బరికాయల తో, బోనాలను నైవేద్యం గా సమర్పించి,వారి యొక్క, ముక్కులను తీర్చుకున్నారు. అనంతరం వారి పిల్లాపాపలు సల్లంగా ఉండాలని, పాడి పంటలు, బాగా పండి, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో విలసిల్లే విధంగా ఆశీర్వదించమని మైసమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో,



గుమ్మడవెల్లి సతీష్, మధు, పంతం సురేందర్, బంగారు శ్రీకాంత్, నవిల ప్రవీణ్, చంద్రయ్య, లక్ష్మి ప్రమీల, కొండ స్వర్ణలత, కోతి ముత్తమ్మ, పంతం అనసూర్య, నాగేంద్ర గుమ్మడవెల్లి నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట

ఆడ బిడ్డల పెళ్ళికి రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూత

పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను

అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

సంక్షేమ పథకాల అమలులో ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాది

కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన

ఎమ్మెల్యే కడియం శ్రీహరి





జనగామ టౌన్, మే 25, మేజర్ న్యూస్ సూర్య; పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్లి భారం తగ్గించి ఆర్థిక చేయూత అందించాలనే ఉదేశ్యంతో అమలు చేస్తున్న పథకం కల్యాణ లక్ష్మి పథకమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరైనారు. ఈ సందర్భంగా మండలంలోని 40మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 40లక్షల 04వేల 640రూపాయల విలువ గల చెక్కులను అలాగే 18మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల 56వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క లింగాల ఘనపూర్ మండలంలోనే ఏడాదిన్నర కాలంలో 241మంది లబ్ధిదారులకు సుమారు 2కోట్ల 41లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పై 8లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికీ మిత్తిలు కడుతున్న పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు.ఆదాయనికి మించి ఖర్చులు ఉండడం వల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలను మహిళలకు అందిటున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని పేద వర్గాల ఆకలిని గుర్తించి వారికీ కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పేదలందరికి ఇల్లు ఇవ్వాలనే సంకల్పంతో ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణానికి 22వేల 500కోట్లు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని కొనియాడారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా నిజమైన అర్హులకు ఇల్లు అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎవరూ కూడా పథకాల అమలులో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉదేశ్యంతో రాజీవ్ యువ వికాసం పేరుతో 50వేల నుండి 4లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మందికి అందించనున్న ఈ పథకాన్ని నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పాటుపడుతుంటే కొంత మంది మూర్ఖులు అవాక్కులు చేవాక్కులు పేలుతున్నారని అన్నారు. కేవలం ఆరోపణలు చేయడమే కార్యక్రమంగా పెట్టుకొని సోషల్ మీడియా ను ఉపయోగించుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నిరాధరమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కర భక్తులకు పులిహోర ప్యాకెట్లు అందజేసిన

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి లాకావత్ సవేందర్



మల్హార్, మే25, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూరు ప్రదాన చౌరస్తాలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్టు చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు ల ఆదేశాల మేరకు ఆదివారం కాళేశ్వర సరస్వతి పుష్కర పుణ్య స్నానాలకు వెళ్తున్న భక్తులకు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి లాకావత్ సవెందర్ నాయక్ ఆధ్వర్యంలో బస్సు లో వెళ్లే ప్రయాణిలకు సుమారు 500 పులిహోర ప్యాకెట్లు, 500 మాస్క్ లను పంపిణీ చేశారు. ఈ కర్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అయిత రాజిరెడ్డి, బోయిని రాజయ్య యాదవ్, ,మాజీ కో ఆప్షన్ కలింవోద్దీన్, లాకావత్ తిరుపతి, బూత్ అధ్యక్షులు మహేందర్,పావిరాల లక్ష్మణ్, ,నిరటి విష్ణువర్ధన్,శ్రీనివాసరెడ్డి, పంతకాని శశి, బాపురెడ్డి, యనగంటి రవీందర్ రావు, యల్.రాహుల్, తిరుమల్, అజయ్, రాజు, కొయ్యురు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



వర్ధన్నపేట మే 25 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో వర్ధన్నపేట మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన చీటూరు సంధ్యారాణి- అశోక్ ల కూతుర్లు రమ్యశ్రీ, జయశ్రీ చిన్నారుల నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి ఆదివారం వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బిజెపి నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి తో కలిసి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ జిల్లా పరిశీలకులు నమిండ్ల శ్రీనివాస్, రాజనాల శ్రీహరి లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. మీరు వెంట స్థానిక నాయకులు తుమ్మల యాకయ్య, జక్కి శ్రీకాంత్, జన్ను బిక్షపతి, చిటూరి రాజు, జన్ను నరసయ్య, జాటోత్ శ్రీనివాస్, భాస్కర్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన బాలకిషోర్ రెడ్డి

గీసుగొండ మే 25 మేజర్ న్యూ (సూర్య)గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.1996-97 బ్యాచ్ విద్యార్థులు 29 ఏళ్లు పూర్తి కావడంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని గురువులతో కలిసి వైభవంగా నిర్వహించారు.మండలంలోని తదితర ప్రాంతాల్లో స్థిరపడిన 70 మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసు కోవడానికి ప్రముఖ వ్యాపారవేత్త,ఆనాటి విద్యార్థి అల్లం బాల కిషోర్ రెడ్డి కృషి ఉందని స్నేహితులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇరుకుళ్ల వెంకటేశ్వర్లు,రాజేశ్వర్ రావు, ఉపాధ్యాయులు రమణాచారి, దేవేంద్రాచారి,చంద్రశేఖర్, మార్కండేయ, మోహన్ రెడ్డి,రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.కాగా అనారోగ్యంతో మృతి చెందిన తోటి స్నేహితుడి కుటుంబానికి అల్లం బాలకిషోర్ రెడ్డి అండగా నిలిచారు.
స్నేహితుడి కుమార్తె చదువు పూర్తయ్యే వరకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ప్రస్తుతానికి వారి కుటుంబానికి రూ.15వేలు రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు.

## వికాస్ స్కూల్ విద్యార్థి సైనిక్ స్కూల్ కి ఎంపిక



దామెర సూర్య (మేజర్ న్యూస్) మండలం లోని లేదల్ల గ్రామం వికాస్ హై స్కూల్ లో ఐదవ తరగతి చదువుచున్న కొలనుపాక ఆదిత్య ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో ప్రవేశానికి క్వాలిఫై కావడం పట్ల పాఠశాల వ్యవస్థాపకులు ఎం.డి అక్బర్ మరియు ఉపాధ్యాయులు యాకుబ్ పాషా,శ్రీజ, యశ్వంత్ శుభాకాంక్షలు తెలిపారు.

# సజావుగా గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష

### 97 మంది అభ్యర్థులకు గాను 86 మంది హాజరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మే 25, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పాలనా అధికారుల రాత పరీక్ష – 2025 ఆది వారం ప్రశాంతంగా ముగి సింది. జిల్లాలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 97 అభ్యర్థులకు గాను 86 మంది అభ్యర్థులు పరీక్షకు హాజర య్యారు. 11 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు పరీక్షా కేం ద్రంలోని ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా తీశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను రాశారు.

# ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

### 152 మంది అభ్యర్థులకు గాను 130 మంది హాజరు

### పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మే 25,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామ పాలన అధికారుల టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 152 అభ్యర్థులకు గాను 130 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. (22) మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంతకుముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.

### ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ టౌన్, మే 25, మేజర్ న్యూస్ సూర్య: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట గ్రామ శివారు లోని ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఆలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను శోభారాణి , అనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, రైతు రాజు, గాదె రాము, బిజిలి సంపత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల పరీక్ష

### 133మంది అభ్యర్థులకుగాను 122 మంది హాజరు

### పరీక్ష తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 25, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాకు సంబంధించి హనుమకొండలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 133 అభ్యర్థులకు గాను 122 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 11 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహించిన సెయింట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఇంతకు ముందు రెవెన్యూ శాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షను రాశారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్, చీఫ్ సూపర్డెంట్లు తదితరులు పాల్గొన్నారు.





# మినీ ట్యాంక్ బండ్ పనుల పరిశీలన

### పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు

### మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



తొర్రురుమే 25 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక పట్టణ కేంద్రంలోని పెద్దచేరువులో మినీ ట్యాంక్ బ్యాండ్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదివారం పరిశీలిం చారు. చెరువు పరిసర ప్రాంతాల్లో నడుచుకుంటూ పనులను వివరంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కాంట్రాక్టర్లతో నిర్మాణ పనుల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పెద్దచేరువు మినీ ట్యాంక్ బ్యాండ్ పునరుద్ధరణ పనులు పూర్తయ్యాక తొర్రూరు పట్టణానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయినీ. ప్రధానంగా భూగర్భ జలాల మట్టానికి ఇది ఎంతో దోహదం చేస్తుందనీ ఆమె పేర్కొన్నారు. వర్షాకాలంలో వచ్చే వరద నీటిని నిల్వ చేసేందుకు ఈ ట్యాంక్ బ్యాండ్ ముఖ్య భూమిక పోషిస్తుంది' అని తెలిపారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే చెరువు పరిసర గ్రామాలకు సాగునీటి వనరులు పెరగనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అంతేగాక, మానవ జీవనానికి అవసరమైన నీటి నిల్వలకూ ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల పునరుద్ధరణ జరుగుతోం దని, వాటి వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులు ఎంతో లాభపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.'ఇటీవలకాలంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు నానాటికీ అడుగంటి పోతున్నాయని, అటువంటి సమయంలో ప్రతి నీటి వనరును జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవడం అవసరమన్నారు. ఈ మినీ ట్యాంక్ బ్యాండ్ ద్వారా గ్రామస్తులకు, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరనుందిఅని వారు వివరించారు. పనుల నాణ్యతపై అధికారులను, కాంట్రాకటర్లతో ఎప్పటికప్పుడుఆరా తీస్తున్నానని ప్రజల పన్నుల ద్వారా వచ్చి ఖర్చవుతున్న డబ్బును అప్రయోజకంగా వాడకూడదని, ప్రతి రూపాయి విలువదాయకంగా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలన్న దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# నేడు పుష్కరాలకు చివరి ఘట్టం

**సోమవారం హోమాలతో ముగియనున్న సరస్వతి పుష్కరాలు**

**ఆదివారం పెద్ద ఎత్తున పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు**

**పుష్కర ఘాట్ ల వద్ద భక్తుల సందడి**

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం**

**చివరి రోజు భారీ ఏర్పాట్లు చేస్తున్న అధికారులు**

**భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశం**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం మే 25 మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతీ పుష్కరాలు చివరి ఘట్టానికి చేరాయి. ఈనెల 15 నుండి ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు నేడు సోమవారం వేద పండితుల హోమాలతో ముగియనున్నాయి. ఆదివారం 11వ రోజు పుష్కర స్నానాలకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. పుష్కర ఘాట్ ల వద్ద భక్తుల సందడి కనిపించింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఎక్కడ చూసినా పుష్కరాలకు వచ్చిన భక్తులే కనిపించారు.12 వ చివరి రోజు సోమవారం భక్తుల రద్దీ పెరగే అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.





## టిప్పర్ సీజ్... కేసు నమోదు



గీసుగొండ మే 25 మేజర్ న్యూస్ (సూర్య) ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమగా నల్ల మట్టిన తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. గీసు గొండ మండలం లోని మనుగొండ చెరువు, ఆత్మకూరు మండలంలోని పెద్దాపురం చెరువుల నుంచి నల్లమట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వుతూ రాత్రి వేళల్లో ఇటుక బట్టీలకు తరలిస్తుండగా మనుగొండ గ్రామస్తులు మట్టిలోడుతో వెళుతున్న ఏడు టిప్పర్లను అడ్డుకున్నారు.రాత్రి వేళల్లో భారీ శబ్దాలతో మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్లు గ్రామం నుంచి వెళుతుండటంతో ప్రజలు పోలీసులకు సమాచారం అందచేశారు.రాత్రి వేళల్లో నల్లమట్టి ఇటుక బట్టీలకు,వరంగల్ కు తరలిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కొండా వర్గం నాయకులు వీరగోని రాజకుమార్, అల్లం బాలకిషోర్ రెడ్డి టిప్పర్లను అడ్డుకొని వాటిని పోలీసులకు అప్పగించారు.అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు.

## ఘనంగా వాడబలిజ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుక

మంగపేట, మే 25, సూర్య(మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగపేట మండలంలోని కత్తిగూడెం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడ బలిజ సేవా సంఘం మండల అధ్యక్షుడు రాంప్రసాద్ ఆ సంఘం జెండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు డ్ర దామోదర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు వాడ బలిజ కులస్తులకు అందడం లేదని అన్నారు. ఇప్పటికై ప్రభుత్వం స్పందించి వాడబలిజ కులస్తులకు ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ యువ వికాసం, మత్యశాఖ సబ్సిడీలు నేరుగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గార ఆనంద్, ముఖ్య సలహాదారు గగ్గురి రమణయ్య, తోట మల్లికార్జున రావు, ములుగు జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు మండల నాయకులు వల్లి శ్రీనివాసరావు, రాము, గౌరారపు లవకుమార్, వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.



# వాళ్లవి శవ రాజకీయాలు

### ఉనికి కోసమే బీ.ఆర్ ఎస్ నాయకుల అసత్య ఆరోపణలు

### కాంగ్రెస్ యువజన మండల నాయకులు మహమ్మద్ ఆసిఫ్



చెన్నారావుపేట, మే 25, మేజర్ న్యూస్ సూర్య : బిఆర్ఎస్ మండల నాయ కులు శవ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయ కులు మహమ్మద్ ఆఫీస్ ఫైర్ అయ్యారు. ఆదివారం మం డల పరిధిలోని విలేక రుల సమా వేశంలో మా ట్లాడుతూ.. చెన్నారావు పేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనా రాయణ రెడ్డి కొన్ని అనారోగ్య కారణా లతో బాధపడుతుండగా అకస్మాత్తుగా గుండెజబ్బు రావడంతో అజరా హాస్పటల్లో మరణించారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులకు పూయాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసి తద్వారా టిఆర్ఎస్ మైలేజ్ పెంచుకోవా లని చూస్తుందన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా చాన్స్ దొరికిందని బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఎన్నికల ఎఫెక్ట్ నుంచి బీ ఆర్ఎస్ ఇంకా కోలుకోలేదని విమర్శించారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు.


## మాజీ జెడ్పీటిసిని పరామర్శించిన నాగూర్ల



తాడ్వాయి మే25 మేజర్ న్యూస్ సూర్య : తాడ్వాయి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలం నుంచి గుండె జబ్బుతో బాధపడుతూ ఇటీవల గుండెకు స్టంట్ వేయించుకున్నా విషయం తెలుసుకొని ఆదివారం హనుమకొండలోని ఆయన స్వగృహంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రైతు విమోచన కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు. పరామర్శించి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ధైర్యంగా ఉండాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలోబీరెల్లి మాజీ సర్పంచ్ జాజ చంద్రం,తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ,విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు ను శెట్టి రాము,ఎంపీటీసీ పరిధి సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ బాసాని రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ ఏటుకూరి రపాయేల్ కన్నుమూత

### గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది



చెన్నారావుపేట, మే 25 , మేజర్ న్యూస్ సూర్య :మండల పరిధిలోని తిమ్మరాయని పహాడ్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. దైవ సేవకుడు ఫాదర్ రాఫాయెల్ కన్ను మూశారు. గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతున్న రాఫాయెల్ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. రాఫాయేల్ మరణ వార్తతో ఆయన అభిమానులు, పేదలు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా దైవ సేవకుడిగా గురుత్వ జీవితం జీవిస్తూనే మానవసేవే మాధవ సేవగా భావించి నిత్యం ప్రజాసేవలో జీవితం గడిపిన వ్యక్తి ఫాదర్ ఏటుకూరి రాఫాయేల్ ఎందరో పేదవారికి నివాస గృహాలు కట్టించి ఆపద వచ్చినవారికి కాదనకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ కొన్ని వేల కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా నిలిచారు. ఫాదర్ రాఫాయెల్ తిమ్మరాయని పహాడ్ గ్రామంలో 40 మంది పేదలకు సొంత ఖర్చులతో ఇండ్ల స్థలాలు గృహ నిర్మాణాలు చేపట్టి, 70 ఎకరాల వ్యవసాయ భూములకు 30 లక్షల రూపాయలతో పైపులైన్లు వేయించి సాగునీరు అందించారు. అంతేకాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల కొరకు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. అనేక నిరుపేదలకు సేవలందించి ఎంతోమంది జీవితాలకు వెలుగునిచ్చారు.

# తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలి



### బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్

కాటారం, మే 25, మేజర్ సూర్య న్యూస్: వరి ధాన్య కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఇలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బహుజన సామాజిక్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం దేవరాంపల్లి, రేగుల గూడెం గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని పోసి మ్యాచర్ వచ్చి సుమారు 25 రోజులు గడుస్తున్నప్పటికీ లారీల సమస్య వల్ల,కాంటా పెట్టక పోవడంతో కొనుగోలు కేంద్రాల వద్దనే రైతు ఆరు కాలాలపాటు కష్ట పడి పండించిన పంటలు కొనుగోలు కేంద్రాలలో ఉండ డంతో అకాల వర్షాల వల్ల తడిసి మొలకలు వచ్చాయని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి వెంటనే కొనుగోలు జరపాలని పేర్కొన్నారు. రైతులకు నష్టం కలిగేలా వ్యవహరించిన సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. కొనుగోలు కేంద్రాలను సందర్శించి త్వరిత గతిన రైతుల సమస్య పరిష్కరించాలని, తక్షణమే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి సీనియర్ నాయకులు ఏట సంపత్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనము



టేకుమట్ల మే 25 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అమ్మ గార్డెన్లో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు మేళ, తాళాలు, చప్పుళ్లతో సాంప్రదాయ పద్ధతిలో సభా స్థలానికి ఆహ్వానిం చారు. ఉపాధ్యాయులకు పుష్ప గుచ్చాలు అందజేస్తూ వేదిక పైకి సగౌరవంగా తీసుకెళ్లారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన, తిరుపతి రెడ్డి, లక్ష్మీ నరసయ్య, బాబురావు, మహేందర్, గణపతి తదితర ఉపాధ్యాయు లను విద్యార్థులు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఓడబలిజ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

ఏటూరునాగారం. మే 25మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర వాడబలిజ ఆధ్వర్యంలో లో ఏటూరునాగారం వై జంక్షన్ యందు ఆదివారం రోజున రాష్ట్ర ఉపాదాక్షుడు గార ఆనంద్ ఆధ్వర్యంలో వాడ బలిజ జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వాడబలిజ కులస్తులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకాలు ఇప్పటివరకు కూడా అందలేదు ఇప్పటికైనా మన కులం ను గుర్తించి ప్రవేశపెట్టినటువంటి పథకాలు ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ యువ వికాసం , మత్స్య శాఖ సబ్సిడీలు నేరుగా ఓడ బలజ కులం కు అందజేయాలని జెండా ఆవిష్కరణ సందర్భములో తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమం లో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లె భాస్కర్ రాష్ట్ర కోశాధికారి బోట రమణయ్య, గార పోషాలు, ములుగు జిల్లా అధ్యక్షులు గార మహేష్, ఉపాదాక్షులు కర్ల తరుణ్ ,జిల్లా కార్యదర్శి బొల్లా రాంబాబు , ఏటూరునాగారం మండల అధ్యక్షులు అంగల వీరన్న, జిల్లా మహిళ అధ్యక్షురాలు బోట తిరుపతమ్మ, జిల్లా నాయకులు గార రమేష్, మండల కార్యదర్శి తోట మహేష్, మరియు వాడబలిజ నాయకులు పానేం మల్లేష్, రాందాసు ముత్తేష్, అంబరకాని సీతయ్య, అంబరికాని స్వామి, పానేం సాంబ శివరావు, బద్ది సత్యనారా యణ,బొల్లె ఆదినారాయణ, బోట కృష్ణ, గార సురేష్, గార మహేష్, గగ్గురి రాము, అంబరికాని నవీన్ ,సాయి, గార వంశీ, గగ్గురి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాటలతో పోరాడటానికి ప్రజలను సిద్ధం చేయండి




**పెట్టుబడిదారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు**

**వరంగల్ లో ఘనంగా ప్రజానాట్యమండలి 83వ వార్షికోత్సవం**

వరంగల్ , మే 25, మేజర్ న్యూస్ సూర్య: పాటలతో ప్రజలను చైతన్య పరిచి పోరాటాలకు ప్రజలను సిద్ధం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం వరంగల్ శివనగర్ లోని తమ్మెర భవన్ లో సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రజానాట్యమండలి 83వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రజానాట్యమండలి ప్రజలను చైతన్య పరిచిందని అన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు పాటలు, నాటికలు, కథల రూపంలో ఎలుగెత్తి చాటిందన్నారు. దేశంలో ఇఫ్టా, ప్రజానాట్యమండలికి గొప్ప చరిత్ర ఉందని, ఎందరో కళాకారులను తయారు చేసిన చరిత్ర ప్రజానాట్య మండలిదేనని అన్నారు. దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష, అభ్యుదయ శక్తులకు అండగా ప్రజానాట్య మండలి నిలిచిందన్నారు. దేశంలో కార్పొరేట్, పెట్టుబడి దారులకు మోడీ ప్రభుత్వం ప్రజల సంపదను ధారాదత్తం చేస్తూ ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని అన్నారు.

రానున్న రోజులలో పెట్టబడి దారులకు కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయంగా నిలుస్తారని చెప్పారు. ఈ దిశగా ప్రజానాట్య మండలి కళాకారులు ప్రజలను మరింతగా చైతన్య పరచాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే బాష్ మియా, ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు గన్నారపు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర క్రిష్ణ, ఉపాధ్యక్షులు ఆరెల్లి రవి, దండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కళాకారులకు, షీల్ లను, ప్రశంసాపత్రాలను అందించారు. తొలుత ప్రజానాట్యమండలి జెండాను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఎగురవేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## నూతన గ్రామ కమిటీ ఎంపిక

చిట్యాల, మే 25 మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మీ పురంతండ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు కాంగ్రెస్ పార్టీ మం డల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, గ్రామ పరిశీలికలు గజ్జి రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీ అధ్యక్షులుగా నగ వత్ రాములు నాయక్, ప్రధాన కార్యదర్శిగా, బానోత్ రాజు నాయక్, ఉపాధ్యక్షులుగా, బానోత్ సమ్మయ్య, కోశాధికారిగా, భానోత్ జయపాల్ నాయక్, ప్రచార కార్యదర్శిగా బండి శీను, మహిళా కాంగ్రెస్ కమిటీ గ్రామ కమిట బండి భద్రమ్మ, ప్రచార కార్య అజ్మీర సరిత, నంబూరు లక్ష్మి, బానోతు రాదా, బానోత్ అరుణ, బానోత్ భారతి, బండి మమత, ఇండ్ల సరిత తదితలను ఎన్నుకున్నట్లు మూల శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య ప్రకాష్ ప్రకాష్, భూక్య, వలకొండ రాంరెడ్డి, గజ్జి రవి, భద్రయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.





## గీసుగొండ ఠాణా ను సందర్శించిన నూతన ఏసిపి

గీసుగొండ మే 25 మేజర్ న్యూస్ (సూర్య)మామునూర్ ఏసిపి గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్.వెంకటేశ్ గీసుకొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా సీఐ ఏ మహేంధర్,ఎస్.ఐ కె .కుమార్ ఏసిపి కి పూలమొక్క అందచేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## రెండేళ్ల క్రితం కోల్పోయిన మొబైల్ను తిరిగి అందజేసిన పోలీసులు



రేగొండ, మే 25, మేజర్ న్యూస్ (సూర్య) : రెండేళ్ల క్రితం కోల్పోయిన మొబైల్ను తిరిగి బాధితునికి ఆదివారం రేగొండ పోలీసులు అందజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పరకాల నివాసి అయిన శ్రీను రెండు సంవత్సరాల క్రితం రేగొండ నుంచి పరకాల వెళ్తుండగా మార్గమధ్యలో తన మొబైల్ ఫోన్ను కోల్పోయారు. వెంటనే రేగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసి, ట్రాకింగ్ ప్రక్రియను ప్రారంభించారు. నిష్ణాత చర్యలతో ఫోన్ను గుర్తించిన పోలీసులు ఆదివారం నాడు రేగొండ ఎస్ఐ ఎన్.సందీప్ కుమార్ ఆధ్వర్యంలో, సెకండ్ ఎస్ఐ షేక్ ఖాన్ ద్వారా శ్రీనుకు మొబైల్ను అప్పగించారు. సుమారు రూ.15,000 విలువైన మొబైల్ తిరిగి రావడంతో శ్రీను రేగొండ పోలీసుల సమర్థ సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్. సందీప్ కుమార్ మాట్లాడుతూ... మొబైల్ ఫోన్లు కోల్పోయినా, దొంగిలించబడినా, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయడం ద్వారా ట్రాక్ చేయవచ్చని,ఈ సాంకేతిక సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ఐ షా ఖాన్, కానిస్టేబుల్ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులోఈతకు వెళ్లి వ్యక్తి మృతి



వెంకటాపూర్(రామప్ప) మే 25 మేజర్ న్యూస్ సూర్య : ఈతకు వెళ్లి ఓ వ్యక్తి మరణించిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన నాయిని శ్రీకాంత్ (27) శివునికుంట సమీపంలో ఉన్న ర్యాంపులో ఈతకు వెళ్లి మృతి చెందాడు. స్థానిక ఎస్సై జక్కుల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన నాయిని శ్రీకాంత్ శనివారం మధ్యాహ్నం 02:00 గంటల సమయంలో మద్యం సేవించి గ్రామంలో ఉన్న ఒక ర్యాంపులో తోటి స్నేహితులతో ఈతకు వెళ్లగా మద్యం సేవించిన అతను ర్యాంపులో దూకి ఈత కొడుతున్న క్రమంలో మునిగి చనిపోయాడు. స్థానికులు చూసి పోలిసులకు సమాచారం ఇవ్వగా గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహం దొరకగా ములుగు ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించి అనంతరం దహన సంస్కారాలు నిర్వహించారు. మృతుడికి భార్య, పిల్లలు, చెల్లి ఉన్నారు.

# వికలాంగులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే



వికలాంగుల కాలనీకి 1.5కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

నేడు ఒక్క రోజే 3,14వ డివిజన్ల లో సుమారు 2.5 కోట్ల రూపాయలు నిధులతో డ్రైనేజీ, రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ టౌన్, మే 25, మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా ఆదివారం 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి వికలాంగుల కాలనీకి 1 కోటి 50 లక్షల రూపాయల సాధారణ నిధులతో రోడ్డు పనులకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు.ఆదివారం దాదాపు సుమారు 2.20 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. శిలాఫలకం ఏర్పాటు చేసి కొబ్బరికాయ కొట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం నిర్ణీత సమయంలోనే పూర్తిచేస్తామని తెలిపారు. ప్రజలకు ప్రజా ప్రభుత్వం నిజమైన భరోసా ఇస్తుందని అన్నారు. గడిచిన 15 నెలలుగా ఒక్కొక్కటిగా వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారునిత్యం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల



పరిష్కారం, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించి వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శోభరాణి , అనీల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు బుద్దె పెద్దన్న, రైతు రాజు, గాదె రాము, బిజిలి సంపత్, అఖిల్ తో పాటు వికలాంగుల కాలనీ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో యువత రాణించాలి

చిట్యాల, మే 25 మేజర్ న్యూస్: క్రీడా పోటీలలో యువ త క్రీడా స్ఫూర్తితో రాణిస్తూ ముందుకు వెళ్లాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ క్రీడల ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మనుషుల మధ్య స్నేహ బంధాన్ని పెంచడమే కాకుండా శారీర దారుడ్యాన్ని, శరీరానికి చురుకు ధనాన్ని అందిస్తుందని అన్నారు క్రీడలలో గెలుపు, ఓటమి లు సహజమని, ఓడినవారు ఎవరు అధైర్య పడకుండా ఓటమిని గెలుపు బాటగా మలుచుకోవాలని ఆయన సూచించారు. సెల్ ఫోన్లు మానవ జీవితంలో తీవ్రమైన ప్రభావాలు చూపుతున్నాయన్నారు. పిల్లలు ఆటలకు పూర్తిగా దూరమవుతున్న సందర్భంగా ప్రభుత్వం అన్ని రకాల క్రీడలను ప్రోత్సహించి





గ్రామీణ ప్రాంతాలలో క్రీడల శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రంలో సిరికొండ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ క్రీడలను ఏర్పాటు చేసిన నిర్వాహకు లకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల రమేష్, జన్నె యుగేందర్ కోడెల రాజమల్లు, గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, రాయిని శ్రీకాంత్, కన్నెబోయిన అశోక్, కొత్త శీను, గొల్లపల్లి రాజు, చంద్రమౌళి, సంగ రాజేందర్, జక్కుల కిరణ్ బోయిని కిరణ్, తోట సాగర్, మాసు రమేష్, కట్కూరి రాజేందర్, క్రీడల నిర్వహకులు వేల్పుల రాజ్ కుమార్, లవన్ బాబు, గడ్డం నితిన్ తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### 29 సంవత్సరాల అనంతరం అపూర్వ కలయిక



ములుగు సూర్య ప్రతినిధి,మే 25 మేజర్ న్యూస్: ములుగు జిల్లా ములుగు మండలం అబ్బాపురం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 1996 97 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు29 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా గురువులు మల్లయ్య,రాజ కొమురయ్య, కొమురయ్య,సుదర్శన్, వేణుగోపాల్ లను విద్యార్థులు సన్మానించి అలనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి కృషి చేసిన ఆకుతోట చంద్రమౌళి సుర ఉపేందర్ లను పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా అభినందించారు.

## పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం గ్రామస్థులకు తప్పని తిప్పలు

### రోజువారి పనులకు ఆటంకం

### పోలీసుల తీరుపై గ్రామస్థుల నిరసన



కాళేశ్వరం, మే 25 మేజర్ న్యూస్ సూర్య: సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం గ్రామస్తులకు తిప్పలు తప్పడం లేదు. పుష్కరాలు ప్రారంభమైన నాటి నుండి పోలీసుల ఆంక్షలతో రోజువారి పనులకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనంపై వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లాలంటే పోలీసుల నిబంధనలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ విషయాన్ని గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. ఆదివారం 11 రోజు గ్రామానికి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లి వస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. గ్రామస్థులను కూడా అడ్డుకుంటారా అని ఈ సందర్భంగా పలువురు పోలీసులను ప్రశ్నించారు. పుష్కరాలు ప్రారంభమైన నాటి నుండి పోలీసుల తీరుపై గ్రామస్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆందోళన చేపడుతామని గ్రామస్థులు హెచ్చరించారు.

# జర్నలిస్టులు రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి







## 25 వసంతాల రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ ముఖ్యఅతిథిగా టీయూడబ్ల్యూజే, హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్

మహబూబాబాద్ టౌన్, మే 25, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్లో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల రజతోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీయూడబ్ల్యూజే, హెచ్143 రాష్ట్ర ఉపాధ్యక్షులు లెనిన్ హాజరై వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, తమ ఐక్యతను చాటిచెప్పిన యూనియన్ సభ్యులు మే 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరగనున్న రజతోత్సవ వేడుకలకు ఇది ట్రైలర్ మాత్రమేనని, అసలైన వేడుకకు అందరు జర్నలిస్టులు ఐక్యమత్యంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా కన్వీనర్, టీయూడబ్ల్యూజే, హెచ్143 మద్దినేని గుట్టయ్య, గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్‌లను లెనిన్ అభినందించారు. జర్నలిస్టులంతా ఒకే త్రాటిపై నడిచి, రజతోత్సవ విజయానికి బలమైన పునాది వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య, కో కన్వీనర్స్ గాడేపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు హనుమండ్ల రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యక్షులు, కిరణ్, అంబటి వెంకన్న, రాసురి లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ నల్లకుంట్ల కరుణాకర్, కోశాధికారి తప్పెట్ల రాజు, సహాయ కార్య దర్శి గుంటి శ్రీధర్,తోకల రామచంద్రు, కమిటీ సభ్యులు నవీన్, సీతారాం, యాకుబ్ పాషా, సీనియర్ పత్రికేయులు గౌస్ పాషా బానోత్ చందు, పసుపులేటి వెంకటేశ్వర్లు, దేవేంద్ర చారి, ఇండ్ల మహేష్, మాదాసు మహేష్, లావుడియా మనోహర్ చౌహాన్ మరియు సోషల్ మీడియా ఇన్చార్జి తేజవత్ శ్రీను లు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలి..




మహబూబాబాద్, మే 25 మేజర్ న్యూస్ (సూర్య)వక్ఫ్ బోర్డు నూతన సవరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మదర్ థెరిసా సెంటర్ లో ఆదివారం పట్టణ ముస్లిములు మానవహారాన్ని నిర్వహించారు.ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మానవహారంలో ముస్లిములు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ భారత దేశ ముస్లిములందరూ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న విషయాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించాలని, ఈ చట్టం వల్ల ముస్లిం సమాజానికి ఏవిధంగానూ మేలు జరగదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లిములకు ఎన్ని ఇబ్బందులు కలగ చేసిన ఈ నూతన వక్ఫ్ బోర్డు చట్టాన్ని రద్దు చేసేంత వరకు ముస్లిముల పోరాటం ఆగదని తెలిపారు.మానవ హారం ముస్లిముల ఐక్యతను, నూతన చట్టం పట్ల వ్యతిరేకతను చాటి చెబుతున్నాదని పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డు ను నిర్వీర్యం చేసి ,దాని ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కుట్ర దాగి ఉన్నదని తెలిపారు. ముఫ్తీ ఆలంగిరి మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం ముస్లింల పట్ల తన విద్వేషాన్ని చాటి చెప్పిందని అన్నారు. మౌలానా సయిాద్ అహ్మద్ రీజ్వీ మాట్లాడుతూ కేంద్రం ఈ చట్టము ద్వారా ముస్లింల ప్రాథమిక హక్కులను హరించివేస్తున్నాదని, ఇకనైనా తన మొండి వైఖరి వదిలి, ఎలాంటి భేషజాలానికి పోకుండ వెంటనే ఈ సవరణ చట్టాన్ని రద్దు చేసి ముస్లిముల ప్రేమాభిమానాలు పొందాలని అన్నారు.ఈ మానవ హారం లో

మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, ఈద్గా నదీమ్ ఖాన్ , ముఫ్తీ సాజిద్,బాబు, ఇమాముద్దీన్,రిజ్వాన్, మహమ్మద్ వాహీద్, రహీం, జాకీర్, ఫజల్ , అప్సర్, రహీం ,ఇస్మాయిల్ నాయక్, అక్రమ్, అస్లం , ఖలీద్,ఉస్రాన్, జావేద్ ,ఆస్కార్ , జమ్ము , ఇమ్రాన్,నాజర్,జాకీర్ హుస్సేన్ , సాబిర్ హుస్సేన్ , ఫయాజ్,అలీ షరీఫ్, నజీర్, ఇర్ఫాన్, షౌకత్ , ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగు డిఆర్పీగా శిక్షణ ఇచ్చిన అర్షం రాజేంద్ర ప్రసాద్ కు సన్మానం



ఆత్మకూరు మే 25, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యాంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లాలో తెలుగు డిఆర్పి గా అర్షం రాజేంద్రప్రసాద్, కానుగుల భద్రయ్య ,జీవివి ప్రసాద్, కోల రాజకుమార్ మ్మొదలగు డిఆర్పిలుగా శిక్షణ ఇస్తున్న తరుణంలో వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ఏ ఎం ఓ శ్రీనివాస్ రెడ్డి జి ఎస్ డి ఓ సునీత హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని మాంటిసోరి ప్రైమ్ రీ స్కూల్లో సన్మానించారు.

## కృష్ణ మాదిగను విమర్శిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టం ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు అర్షం స్వామి



**ఆత్మకూరు మే 25, మేజర్ న్యూస్ (సూర్య):** ఆదివారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళలోపద్మ శ్రీ అవార్డు గ్రహిత, పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం, ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి విజయం సాధించిన, 30 సంవత్స రాలు అలుపెరుగని పోరాటంచేసి ఎస్సి వర్గీకరణ సాదించిన, ఎస్సి లలో ఉన్నటువంటి 59 కులాలకు న్యాయపరంగా రావలసిన రిజర్వేషన్ ఫలాలను ఎన్నో ప్రభుత్వాలతో కొట్లాడి సాదించడం లో కృతకృత్యుడైనా మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగను మేధావులం అని చెప్పుకుంటూ తిరిగే ,సామాజిక స్పృహ లేని అవివేకులు, లంపెన్ గ్యాంగులు, కుహనా సంస్కారుల కుట్రలకు లోబడి విషప్రచారానికి దిగుతున్నారు. కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి సాదించిన వర్గీకరణ మీద ఈర్శ్య, విషం కక్కుతున్న కొందరు మూర్ఖుల మాటలు నమ్మి మంద కృష్ణ పై అంతర్గతంగా విమర్శలు చేస్తున్న వారిని యావత్ మాదిగ జాతి చూసి ఊరుకోదు. మాదిగ జాతిలో పుట్టి మాదిగలనే విమర్శించడం సరికాదన్నారు. మందకృష్ణ ఎజెండా ఎస్సీ వర్గీకరణ. తరువాత పోరాటం ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ రాజ్యాధికారం. ఇక నైనా కృష్ణ మాదిగ ను విమర్శించినట్లైతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియోలో ప్రజాకవి జి.వై.గిరి రాసిన పాట రికార్డింగ్



జనగామ.టౌన్ మే 25(సూర్య):-ప్రజాకవి జి.వై.గిరి రచించిన రాబోయే రోజుల్లో అనే అభ్యుదయ గీతాన్ని జనగామలోని జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో లో ఆదివారం రికార్డింగ్ చేశారు.కల్చరల్‌క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) ఆద్వర్యంలో ఛానల్ సిఇఓ, ప్రముఖ గాయకులు జి.కృష్ణ, గాయనిమణులు రేష్మా,మారపాక దేవిక తో కలిసి పాడారు. ప్రముఖ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ సంగీతం సమకూర్చారు. ఈ వారం పాట వీడియో చిత్రీకరణ చేసి జూన్ 2 జి.వై. గిరి 21వ వర్ధంతి సందర్భంగా పాటను సిసిసి జనగామ చానెల్ లో అప్లోడ్ చేస్తున్నట్లు మెసేజింగ్ డైరెక్టర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి తెలిపారు.

## రైతులకు అందుబాటులో పచ్చి రొట్టె విత్తనాలు .. మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్,



పెద్దవంగర, మే 25, (సూర్య న్యూస్) భూసారాన్ని పెంపొందించే పచ్చి రొట్టె జీలుగ విత్తనాలు రాయితీపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సొసైటీలలో మరియు అగ్రోస్ లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్ తెలిపారు. ముఖ్యంగా క్షారగుణం గల భూములు అనగా చౌడు భూముల్లో వరి పండించే భూముల్లో పచ్చిరొట్టగా జీలుగా ఎంతగానో ఉపయోగపడుతుందని, పూత దశలో కలియ దున్నడం వలన ఎకరానికి 6 నుంచి 8 టన్నుల పచ్చి రొట్ట నేలకు లభిస్తుంది. అదేవిధంగా ఎకరానికి 30 నుంచి 32 కిలోల నత్రజని అందుతుంది.. జీలుగా మొక్కలో 3.5% నత్రజని, 0.6% బాస్వరం, 1.2% పొటాష్ ఉంటాయి. జీలుగు విత్తనాల 30 కేజీల బ్యాగు ధర 4275.00 రూపాయలుగా ఉంటుంది. 50% సబ్సిడీ పోను 30 కిలోలు బస్తా కు 2137.50 రూపాయలను రైతు చెల్లించాలి, జనుము 40 కిలోలకు బ్యాగు ధర.5020.00 రూపాయలు కాగా50 శాతం సబ్సిడీ పోను రైతు 40 కేజీలకు .2510 రూపాయలను చెల్లించాలి. .కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకాలు, ఆధార్ జిరాక్స్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పర్మిట్ ను తీసుకొని ప్రభుత్వ అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పచ్చిరొట్ట విత్తనాలు వాడకం ద్వారా భూసారం పెరుగుతుందని రసాయని ఎరువులు అవసరం గణనీయంగా తగ్గుతుందని నేల నీటి నిలువ సామర్థ్యాన్ని పెరిగి ఎక్కువ రోజులు తేమ ఉండి మొక్క ఏపుగా పెరగడంతో పాటు చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందని సూచించారు. రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వలన చౌడు బారిన పడిన నెలలకు చవుడు నుంచి ఉపశమనం కలిగి మిత్ర పురుగులతో సంరక్షణ కలగడమే కాకుండా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పట్టా పాస్ బుక్ ను కలిగిన రైతు మాత్రమే రావాలి. చిన్న ,సన్న మరియు మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని, 30 కేజీల బ్యాగు రెండున్నర ఎకరాలకు సరిపోతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వైభవంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం



పాలకుర్తి మే 25 మేజర్ న్యూస్ (సూర్య) శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగాహొచండిక అమ్మవారిహొఆలయంలో ఆదివారం చండికాసమేతహొశ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కల్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు , అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.హొ

# దేశ రక్షణ విషయమై యువత బాధ్యత కలిగి ఉండాలి



**- ఉత్తమ ఆర్మీ డాక్టర్ అవార్డు గ్రహీత లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి**

ఆత్మకూరు మే 25, మేజర్ న్యూస్ (సూర్య) భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుంటే ఓరువలేని పాకిస్తాన్ తీవ్రవాదులు దాడులు చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టేందుకు యువత ముందుండాలని ఆర్మీ ఉత్తమ డాక్టర్ అవార్డు గ్రహీత లెఫ్ట్ హ్యాండ్ డాక్టర్ మాచర్ల బిక్షపతి పిలుపునిచ్చారు. ఆదివారం ఇండియన్ ఆర్మీలో వైద్య సేవలు అందిస్తూ ఎన్నో అవార్డులను అందుకున్నారు. జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా వైద్య సేవలు అందిస్తూ సమాజ సేవ చేస్తున్న డాక్టర్ మాచర్ల బిక్షపతి సేవలు గుర్తించి ఇటీవల ఉత్తమ డాక్టర్ అవార్డును మంత్రి సీతక్క చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు తీసుకున్న తర్వాత తొలిసారి ఆత్మకూరు కి వచ్చిన డాక్టర్ మాచర్ల బిక్షపతిని ముదిరాజ్ కులస్తులు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రతి ఇంటి నుంచి ఒక యువకున్ని దేశ సేవకు పంపించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశం అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేని దేశాలు కుట్రలు చేస్తున్నాయని వాటిని భగ్నం చేసేందుకు యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల ప్రజలకు తన వంతు వైద్య సేవలు అందించి వారి రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, సీనియర్ జర్నలిస్ట్ వీర్ల విద్యాసాగర్, మత్స్యశాఖ డైరెక్టర్లు బయ్య కుమారస్వామి, బయ్య సుధాకర్, గండి రాజు, భయ్యా సాంబయ్య, నర్రా సాంబయ్య భయ్యా బాబు కుమారస్వామి, కుక్కల కుమారస్వామి, కుక్కల జంపయ్య, గుండెబోయిన బాబు, భాషా బోయిన కన్నయ్య, భాషా బోయిన రాజు, భయ్యా సాంబయ్య ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎన్ని ఎకరాల వరకు ఇస్తారో స్పష్టం చేయాలి




**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి**

**- ఇందిరమ్మ ఇండ్ల గందరగోళాన్ని పరిష్కరించాలి**

**- నల్లు సుధాకర్ రెడ్డి**

మరిపెడ,మే 25,మేజర్ న్యూస్(సూర్య):రైతు భరోసా పథకం ఎన్ని ఎకరాలను రైతులకు ఇస్తారు తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేయవలసిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి డిమాండ్ చేశారు.ఆదివారం మరిపెడ మండలం ఒంటికొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్ లో 5వ మహాసభ ఏర్పాటు చేసిన సందర్భంగా జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరిపెడ డివిజన్ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అరుణ ఎగరేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రబీ సీజన్ అయిపోయి ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న ఇప్పటికే నాలుగు ఎకరాలోపు రైతాంగాన్ని రైతు భరోసా అందించారని మిగతా రైతుల పరిస్థితి ఏంటిదో ఎన్ని ఎకరాల వరకు ఇస్తారు స్పష్టమైన విధానాన్ని ప్రకటించకపోవడంతో రైతులలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు.కొత్త రేషన్ కార్డ్ జారీ ప్రక్రియ వృద్ధులు వితంతువులకు వికలాంగులకు కొత్త పెన్షన్స్ అందించాలని,ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న గందరగోళాన్ని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**మండల కార్యదర్శిగా మారగాని బాలకృష్ణ ఎన్నిక**

మరిపెడ మండల కార్యదర్శిగా మారాగాని బాలకృష్ణ,సహాయ కార్యదర్శిగా అబ్దుల్ రషీద్ ను ఐదవ మహాసభ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు ఏడుగురితో నూతన మండల సమితిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.అనంతరం బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన పార్టీ కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కరణం రాజన్న,మల్లెపాక యాకన్న,అంజయ్య, అక్కినపల్లి రాములు,పాక వెంకన్న,తిప్పర్తి సైదులు,పానుబోతు వెంకన్న,మధు,లింగయ్య,రేగ నరసయ్య,గంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు

### శ్రీకాంత్ కుటుంబానికి ఫోటోగ్రాఫర్ మిత్రులు ఆర్థిక సహాయం....



నడికుడ మే 25 మేజర్ న్యూస్ సూర్య:నడి కూడ మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన శనిగరపు శ్రీకాంత్ అవుట్ డోర్ ఫోటోగ్రాఫర్ మన ఉమ్మడి వరంగల్ జిల్లా శాశ్వత సభ్యుడు ఇటీవల అకాల మరణం చెందగా వారి భార్య జన్ను ప్రవళికకు ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో 60,000/- చెక్కును ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదే లింగమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పరకాల డివిజన్ సంఘ బాధ్యులు మరియు అవుట్డోర్ సంఘ ,బాధ్యులు, మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం కార్యనిర్వహక అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెరురుమల్ల.దయాకర్, కోశాధికారి వెన్నం.సత్యనారాయణ,కుటుంబ బరోస ఇంచార్జ్ భూపతి.సూరిబాబు,ఉపాధ్యక్షులు అబ్బాడి.రవీందర్ రెడ్డి, కొడపాక భాస్కర్. ఆర్గనైజర్ పరకాల అధ్యక్షులు రంగు.పూర్ణచందర్,ఆకుల.శ్రీధర్, కనుకుంట్ల.కృష్ణ,రమేష్, రాజు అశోక్ తిరుపతి అఖిల్ మరియు పరకాల ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తరిగొప్పుల మే 25 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 2000 -2001 చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు 25 సంవత్సరాల క్రితం పాఠశాలలో తెలిసి తెలియని వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని గత జ్ఞాపకాలను కళ్ళముందే కదలాడుతున్నాయని విద్యార్థులు తెలిపారు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాటి రోజుల్లో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయని ఆ రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు 25 సంవత్సరాలు తర్వాత కూడా తమను గుర్తుంచుకొని పాఠశాలకు పిలిపించి సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఉపాధ్యాయులు తెలిపారు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతోనే ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామని వారు తెలిపారు పాఠశాలకు 18,000 రూపాయల గల బీరువాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ గారికి అందించారు ఉపాధ్యాయ బృందం కమలాకర్ సుధాకర్ వెంకట్ రెడ్డి శ్రీనివాస్ అజీజ్ పాషా సుధాకర్ రావు సుధాకర్ వెంకటయ్య రాజు కుమార్ జయమ్మ వేణుగోపాల్ రాజ కొమురయ్య చారి లను పూలమాలలు వేసి ఉపాధ్యాయులను సన్మానించారు పూర్వ విద్యార్థులు మహేందర్ రవి రాజు శ్రీనివాస్ వీరకుమార్ సందీప్ ప్రభాకర్ సతీష్ సమ్మయ్య రాజు మహేందర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ పాలన ఈ దేశానికి అత్యంత ప్రమాదకరం



### - హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటం

### - సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మరిపెడ,మే 25,మేజర్ న్యూస్(సూర్య):నియంత పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ ఈ దేశానికి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యారని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో ఐదు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అంతకుముందు అరుణ ప్రతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అమరవీరులకు జోహార్లు అర్పించారు.అనంతరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షతన ప్రారంభమైన సభకు సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ సౌరభామ అధికారాన్ని నియంతృతంగా ప్రధాని నరేంద్ర మోడీ వాడుకుంటున్నారని విమర్శించారు.బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశ ప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉధృత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యహితంగానే మతోన్మాద పాసింజమును అడ్డం పెట్టుకొని ఎన్నికలు, పార్లమెంటు వ్యవస్థలో మతఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు.పాకిస్తాన్ యుద్ధం చేయడం హిందు వాదులు మోడీని బలపరిచిన,చివరికి అమెరికా అధ్యక్షుడు ట్రంఫ్ చెప్పినంకనే మోడీ యుద్ధం ఆపారన్నారు.370 ఆర్టికల్ రద్దుపర్చిన నేపథ్యంలో దేశంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించలేక యుద్ధం వాతావరణాన్ని ఉరికొల్పడం కుట్ర దాగిందన్నారు. పహల్గాం దేశ పౌరులపై దాడి చేసిన ఉగ్రవాదులను పట్టుకోలేక పోయారని దేశం మొత్తం కోడై కూత కూస్తున్న నరేంద్ర మోడీ చెప్పు చేతుల్లో కొనసాగుతున్న కార్పొరేట్ మీడియా ఎక్కడ కూడా ప్రచారం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార సాధనాలను తన గుప్పెట్లో పెట్టుకొని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో మోకరిల్లుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు.అంతేగాక భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాది మందిని పొట్టన పెట్టుకుంటున్నారని పేర్కొన్నారు,ఈ దేశ హెూం శాఖామంత్రి 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను లేకుండా అంతమందిస్తామని జెడ్ లైన్ పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు.ఈ దేశంలో సమస్యలను తీర్చలేక ఆర్థిక అసమాన తలను పరిష్కరించకుండా భూ పంపిణీ పరిష్కారం కాకుండా, బడా పెట్టుబడిదారీ విధానాన్ని వ్యవస్థను పెంచి పోషిస్తూ వారు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ మోకరిల్లుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420 హామీలు,ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇచ్చి నేటికీ అమలు చేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు.

ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రభుత్వంపై ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర సంక్షేమంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అక్క తమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని,ఆ లెటర్ ముందు పెట్టి కుటుంబ పాలనలో పోగు చేసుకున్న సంపాదన బయటకు రాకుండా నాటకం ఆడుతున్నట్లుగా సాదుల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష హెూదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలి తప్ప వ్యక్తిగత విమర్శలతో కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించవద్దని హితువు పలికారు.ఈ సభలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గుణగంటి రాజన్న,అలవాల వీరయ్య,ఆకుల రాజు,కుంట ఉపేందర్,మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,బాణాల రాజన్న,జిన్నా లచ్చయ్య, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య,కందాల రమేష్, దొంతు మమత,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# సాహితి స్కూల్ పూర్వ విద్యార్థుల 20 ఏళ్ల ఆత్మీయ సమ్మేళనం



### ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఉపాధ్యాయ బృందాన్ని సత్కరించిన ఆనాటి విద్యార్థులు

తొర్రూర్ మే 25 మేజర్ న్యూస్ (సూర్య)సాహితీ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తొర్రూరు కేంద్రం లో సాహితి హైస్కూల్ లో చదువుకున్న 2005 -2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరు లోని స్థానిక సెయింట్ సావియో స్కూల్స్ లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు ఎవరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హెూదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు.

# గిరిజన హక్కుల కోసం ఛలో ఖమ్మం




## జనగామ జిల్లా అధ్యక్షులు వీరేష్ నాయక్ అధ్యక్షతన కరపత్ర ఆవిష్కరణ

పాలకుర్తి మే 25 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం ఆవరణలో ఆదివారం రోజున చలో ఖమ్మం గోడ పత్రిక ఆవిష్కరణ జరిగింది.తేది 08-06-2025 ఆదివారం ఉదయం గం.11:00 ని. లకు ఐ.ఎం.ఏ హాల్ పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా, ఖమ్మం. జరుగనున్న సమావేశానికి కి సంబంధించి ఆదివారం పాలకుర్తి మండల కేంద్రం లో సంఘ సమావేశంలో జాతీయ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ పవార్, నంగారాభేరి లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, కరపత్రం ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి.గౌర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలి.యస్ టీ ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి.యస్ టీ ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఐచ్చిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం గా ప్రకటించాలి.గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలి.ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ జి.ఓ.యం యస్.%చీశ్%.18, తేది:16.07.2024 ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలు చేయాలి.మైదాన ప్రాంతంలో గిరిజనులు కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ.టీ.డి.ఏ. ఏర్పాటు చేయాలి.నూతనంగా ఏర్పాటైన యస్ టీ తండాల గ్రామపంచాయితీలను రెవెన్యూ పంచాయితీగా గుర్తించాలి.యస్ టీ ల గ్రామపంచాయితీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ ను ఏర్పాటు చేయాలి.యస్ టీ ల కోసం ఏర్పాటు చేసిన సబ్ ప్లాన్ నిధులను గిరిజనుల అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి.యస్ టీ ల కోసం కేటాయించబడి పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి.నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి.ఈ డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నంగారాభేరి జిల్లా నాయకులు బాలు నాయక్, జాటోత్ రాములు నాయక్, నాగరాజు నాయక్ , సురేందర్ నాయక్,గుగులోతు వీరన్న నాయక్, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## 50 కిలోల బియ్యం అందజేత



ఏనుమాముల,, మే25, మేజర్ న్యూస్ సూర్య, పైడిపల్లి 3 వ డివిజన్ లో పది రోజుల క్రితం జన్నారపు పాప వయస్సు(60) అనారోగ్యం తో మృతి చెందారు. ఈ సందర్భంగా వీరి కుటుంబనికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జున్ను అరుణకర్ వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కేఆర్ నాగరాజు అదేనుసారం 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వరంగల్ మండల పార్టీ అధ్యక్షుడు జున్ను సుధాకర్, యువజన నాయకుడు జున్ను సురేందర్ ,సీనియర్ నాయకులు సమ్మయ్య,కట్టయ్య,మంద శ్రీకాంత్, బబ్లూ తదితరులు పాల్గొన్నరు.

## గూడూరు విద్యా కుసుమం మాచర్ల గణేష్



పాలకుర్తి మే25 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి వ్యవసాయ కుటుంబం కు చెందిన మాచర్ల సరస్వతి సదానందం ల ప్రథమ పుత్రుడు మాచర్ల గణేష్ ఆదివారం విడుదలైన ఈ సెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ర్యాంక్ 08,ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 13 సాధించి గూడూరు కీర్తిని చాటాడు, మాచర్ల గణేష్ కుటుంబన్ని స్థానిక ప్రజలు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## సరస్వతీ పుష్కరాలకు 15 ఉచిత బస్సులు
## మల్హార్ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య



మల్హార్, మే 25 మేజర్ న్యూస్ సూర్య :

కాళేశ్వరంలోని త్రివేణి సంఘమంలో 12 ఏళ్ళకు ఒకసారి వచ్చే త్రివేణి సంఘమ సరస్వతి పుష్కరాలకు భక్తుల సౌకర్యార్థం పుష్కరాల్లో భాగంగా చివరి రోజు సోమవారం రోజు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మల్హార్‌రావు మండలానికి 15 ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితెల రాజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి 2 బస్సులను ఏర్పాటు చేసి మిగతా 13 బస్సులను మండలంలోని అన్ని గ్రామాలకు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఆయా గ్రామాల్లో ఈ బస్సులు అందుబాటులో ఉంటాయని సరస్వతి పుష్కరాలకు వెళ్లాలనుకునే వారు ఇట్టి ఉచిత బస్సుల్లో కాళేశ్వరం వెళ్లి త్రివేణి సంఘమంలో పుష్కర స్నానం చేసి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని తిరిగి అదే బస్సులో వారి వారి గ్రామాలకు క్షేమంగా చేరుకోవాలని కోరారు.

# గ్రాండ్ గా స్కిల్ స్టార్క్ ఎర్లీ లెర్నింగ్ క్యాంపస్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్





హనుమకొండ, మే 25, మేజర్ న్యూస్ సూర్య, పట్టణంలోని కిషన్ పుర లో స్కిల్ స్టార్క్ స్కూల్ ఆధ్వర్యంలో ఎర్లీ లెర్నింగ్ క్యాంపస్ ను ఆదివారం గ్రాండ్ గా ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి ముందుగా ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమలరావు వైస్ చైర్మన్, డాక్టర్ సువర్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓపెనింగ్ కార్యక్రమంకు ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, ఎంపీ కడియం కావ్య హాజరై స్కిల్ స్టార్క్ విద్యాసంస్థల ఫౌండర్ అనూప్ కు శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపస్ ను పర్యవేక్షించిన వారు వరంగల్ నగరంలోని అద్భుతంగా ఈ స్కూలు డిజైన్ చేయడం బాగుందని కితాబిచ్చారు. స్కిల్ స్టార్క్ ఎర్లీ లెర్నింగ్ క్యాంపస్ ను ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,ఎర్రబెల్లి ప్రదీప్ రావు,మాజీ మేయర్ రాజేశ్వర్ రావు,ప్రముఖ వైద్య నిపుణులు శివ సుబ్రహ్మణ్యం,రమేశ్ ,సుమిత్ర, శ్రావణ్ కుమార్, రామా రావు, కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, జనార్ధన్, పలువురు హాజరై స్కూలు యజమాన్యానికి అభినందనలు తెలిపారు.

# మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కి బిఆర్ ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శ



కురవి,మే 25 మేజర్ న్యూస్ (సూర్య ):మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ని బిఆర్ ఎస్ అధినేత కెసిఆర్ ఆదివారం ఫోన్ ద్వారా పరామర్శించారు. మోకాలి నొప్పితో బాధపడుతున్న మాజీమంత్రి సత్యవతి రాథోడ్ ని సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సత్యవతి రాథోడ్ కు కేసీఆర్ ఫోన్ ద్వార పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు, మెరుగైన వైద్యం అదించాలని సూచించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, కొద్ది రోజులు విశ్రాంతి తీసుకోవాలని, త్వరగా కోలుకోని మళ్ళీ ప్రజా క్షేత్రంలో అడుగుపెట్టాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## అపూర్వ "సమ్మేళనం"



భీమదేవరపల్లి, (ఎల్కతుర్తి) మే 25(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జీల్గుల జడ్పీహెచ్ఎస్ లో 2003-2004 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 22 సంవత్సరాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను నెమరు వేసుకుంటూ సందడి చేశారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తుచేసుకొని సాయంత్రం వరకు ఉత్సాహంగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇందులో అప్పటి ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సత్యలక్ష్మి, పూర్వ విద్యార్థులు మిర్యాల శ్వేత, స్రవంతి, శ్రీలత, తిరుమల తదితరులు ఉన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి







### - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఏనుమాముల, మే 25, మేజర్ న్యూస్ సూర్య,గ్రేటర్ వరంగల్ నగరంలో విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించినట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎస్సార్ నగర్, ఎన్టీఆర్ నగర్ లలో సుమారు రూ.70 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. 14వ డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారి వారి అర్హతను బట్టి ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఎన్టీఆర్ నగర్ లో స్మశాన వాటిక అభివృద్ధికి, కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ లో బస్తీ దావాఖన ను అన్ని రంగులతో ఏర్పాటు చేస్తామన్నారు. డివిజన్ పరిధిలో ఎక్కువమంది పేదలు, శ్రామికులు ఉన్నందున వారికి హెల్త్ కార్డు అందించి ఈఎస్ఐ హాస్పిటల్ తో కనెక్టివిటీ చేయించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపెల్లి యాదగిరి ఎస్ ఆర్ నగర్ అధ్యక్షుడు మాచ్చర్ల స్టాలిన్ నాయకులు పిట్ట నగేష్, ఆర్మూర్ కుమార్, ల్యాగాల బిక్షపతి, కర్రు రాజేందర్, ఈర్ల రాజు, బొల్లం రవి, పల్లె పార్టీ రమేష్ రెడ్డి, షెంకేశి వీరస్వామి, ఒర్సు అంజయ్య, కస్తూరి భరత్, పిట్ట సుధీర్, కొల్లోజు భారత్, కలకోట వినోద్ ఎస్.కె శైజాది, మారుపాటి ఎలేంద్ర, పిట్ట సరస్వతి, రేవతి, శోభ, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమ కారుల డిమాండ్లు నెరవేర్చకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం



### తెలంగాణ ఉద్యమకారుల ఆవేదన సదస్సులో వక్తల పిలుపు

### ఉద్యమ కారుల సమస్యల పట్ల సీఎం సానుకూలంగా వున్నారు

### ఎమ్మెల్సీ సియాసత్ పత్రిక ఎడిటర్ అమీర్ అలీ ఖాన్

### ఉద్యమ కారులకు న్యాయం చేయడంలో కోదండ రాం ముందుండాలి.లేకుంటే రాజీనామా చేయాలి

### తెలంగాణ విఠల్

### ఉద్యమ కారుల విషయంలో అంతా దొంగలే

### డాక్టర్ సంగం రెడ్డి పృధ్వి రాజ్

పాలకుర్తి మే 25 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమల కుమారస్వామి ఆధ్వర్యంలో , పాలకుర్తిలో తెలంగాణ ఉద్యమకారుల ఆవేదన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ సదస్సులో ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్, తెలంగాణ క్రాంతి దల్ రాష్ట్ర అధ్యక్షు లు పృథ్వీరాజ్ యాదవ్,టి యు జేఏసీ సెక్రెటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, సిపిఐ యం యల్ లిబారేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా,ఓయు జేఏసీ నాయకులు కంచర్ల బద్రి , కన్వీనర్ కృష్ణ లత, తెలంగాణ జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు మోహన్ బైరాగి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థుల పాత్ర చారిత్రాత్మకం అని ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసితెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకువెళ్లిన ఘనత తెలంగాణ విద్యార్థులదనీ తెలిపారు .ఉద్యమంలో ముందు వరుసలో ఉండిలాఠీలకు,తూటాలకు ఎదు రొడ్డి పోరాడింది, ప్రాణ త్యాగాలు చేసింది ఉద్యమకారులు, విద్యార్థులేనని,ఉద్యమకారులు తెలంగాణ ప్రతి పల్లెను తట్టి లేపి,కొట్లాడి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించారని , కానీ చరిత్రలో త్యాగాలకు దక్కాల్సినగుర్తింపు, గౌరవం దక్కలేదు అని తెలిపారు.అందాల్సిన చదువులను, ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ ఆస్తిత్వం,ఆత్మగౌరం కోసం, పీడిత ప్రజల విముక్తి లక్ష్యంగా పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదిస్తే, సాధించిన తెలంగాణలో ఉద్యమ ద్రోహులు అధికారంలోకి వచ్చి, ఉద్యమకారులను అణిచివేసారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఉద్యమకారులను వాడుకొని,అధికారంలోకి రాగానే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఉద్యమకారులను గుర్తించి వెంటనే గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలనీ, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 250 గజాల ఇంటి స్థలం తదితర న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు మూల ప్రభాకర్, పులిగిల్ల యాకయ్య, ఆర్తి విజయ్ కుమార్, పొలాస సోమయ్య, కత్తుల సుధాకర్, సింగ మహేందర్ రాజ్, జిలకర కృపాకర్, గుమ్మడిరాజుల సాంబయ్య,సింగరపు దీపక్, గజ్జి సంతోష్ కుమార్,యతిపతి శ్రీకాంత్, జీడి హరీష్,లావుడ్య రవి నాయక్,ఎడవెల్లి దండయ్య,నారగోని సోమయ్య,గొట్టిముక్కుల సుధాకర్ రెడ్డి,గుగ్గిళ్ల ఎల్లన్న,రేపాల అశోక్,కడుదుల నిరంజన్ రెడ్డి,చీటూరి చంద్రయ్య,తమ్మడపెల్లి అవినాష్ మరియు నియోజకవర్గ ఉద్యమకారులు పాల్గొన్నారు.